అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

807కిలోల గంజాయిని దహనం చేసిన పోలీసులు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 25 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 23 జనవరి 2025



- ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
- జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్

# రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

**దావోస్,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రవాణా రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక వివరాలు 2లో



## తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు

### తెలంగాణకు నలుగురు..ఎపికి ఇద్దరు కేటాయింపు

**న్యూఢిల్లీ,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం వివరాలు 2లో

# నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

- ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ



బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' వివరాలు 2లో




## తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

- రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు
- ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
- తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

## సినీ పరిశ్రమలో ఐటి సోదాల కలకలం

### - తన ఒక్కడి ఇంటిపైనే జరగడంలేదన్న దిల్‌రాజు




**హైదరాబాద్,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని పలువురు సినీ ప్రముఖుల ఇళ్లపై జరుగుతున్న ఆదాయ పన్నుశాఖ దాడులపై నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు స్పందించారు. ఐటీ సోదాలు తన ఒక్కడిపైనే జరగడం లేదని అన్నారు. ఇండస్ట్రీ మొత్తం మీద ఐటీ సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాకు అభివాదం చేస్తూ పై వ్యాఖ్యలు చేశారు. రెండో రోజు కూడా సినీ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దిల్ రాజు నివాసాలు, కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్, మ్యాంగో మీడియా కార్యాలయాల్లోనూ సోదాలు వివరాలు 2లో




## రవితేజ మృతదేహాన్ని రప్పించే యత్నం: సిఎస్

# రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు

- సోయిలేని కాంగ్రెస్ పాలన
- దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులా..?
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు వివరాలు 2లో

# ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

- బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

**న్యూఢిల్లీ,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు వివరాలు 2లో



# అర్హులందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు

- దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం
- విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలను నమ్మొద్దు
- కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ



**కరీంనగర్,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులందరి కీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామ సభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డు లు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి వివరాలు 2లో

## తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు

(మొదటి పేజీ తరువాయి)

హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం 28 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. మరో ఏడుగురు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే తెలంగాణ హైకోర్టులో పలు ఖాళీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు న్యాయమూర్తుల పేర్లను సిఫార్స్ చేశారు. వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు.

## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు.

## ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య ఘర్షణ

**- ఒకరిపై కత్తితో దాడి.. అక్కడికక్కడే మృతి**

**హనుమకొండ,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య జరిగిన గొడవ చివరకు ఒక ఆటో డ్రైవర్ ప్రాణం తీసింది. పట్టపగలే జరిగిన ఈ సంఘటన హనుమకొండలో చోటుచేసు కుంది. ఇద్దరు ఆటోడ్రైవర్ల మధ్య తలెత్తిన వివాదం కత్తి దాడికి దారితీసింది. ఈ క్రమంలో కత్తిపోట్లకు గురై తీవ్ర రక్తస్రావంతో ఓ ఆటో డ్రైవర్ నడిరోడ్డుపైనే దారుణహత్యకు గురయ్యాడు. హనుమకొండ పోలిస్ డివిజన్ సుబేదారి పీఎస్ పరిధిలో ఉన్న డీమార్ట్ ఎదురుగా ఘటన జరిగింది. ఆటో స్టాండ్ పక్కన ఇద్దరు ఆటో డ్రైవర్లు గొడవ పడుతున్న వీడియోలు వైరల్ అయ్యాయి. మడికొండకు చెందిన రాజ్ కుమార్‌పై మరో ఆటోడ్రైవర్ కత్తితో దాడి చేస్తుండగా.. విడిపించేందుకు ఓ వ్యక్తి తీవ్రంగా ప్రయత్నించాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పట్టపగలే నడిరోడ్డుపై హత్యకు గురైన వ్యక్తిని ఆటోడ్రైవర్ రాజ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న సుబేదారి పీఎస్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు.

## రవితేజ మృతదేహాన్ని రప్పించే యత్నం: సిఎస్



**హైదరాబాద్,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికాలో గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో మరణించిన హైదరాబాద్ యువకుడు కొయ్యడ రవితేజ(26) మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ అధికారులకు లేఖ రాశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సి.ఎస్. ఈ లెఖను రాశారు. వీలైనంత త్వరగా ఆయన మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆ లేఖ లో ఆమె విజ్ఞప్తి చేసారు.

## రవాణా రంగంలో పెట్టుబడులకు అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంత మైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

- **రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు**
- **ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా**
- **తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో



పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాటు బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్నిహైదరాబాద్ ప్రజలు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని ఈ ప్రభుత్వానికి సోయి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

## ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

(మొదటి పేజీ తరువాయి)



తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకుబలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి. పన్నుల ద్వారా వచ్చే సొమ్మును విద్యుతో పాటు ద్రవ్యోల్బణం నుంచి మధ్యతరగతి వారిని కాపాడేందుకు తాము వినియోగిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీలు, నీటి ఛార్జీలను తగ్గించడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను పెంచినట్లు గుర్తుచేశారు. ఆమ్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఢిల్లీ సీఎం అతిషి సైతం పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో బీజేపీ నేతలు రౌడీయిజం చేస్తున్నారంటూ అతిషి ఫైర్ అయ్యారు. ఇదిలా ఉండగా ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. 70 స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరిగింది. అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ క్రమంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నలభై వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని.. కానీ మేం అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు.నలభై లక్షల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నామని రాష్ట్ర ప్రజలకు మంత్రి చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యవసాయయోగ్యమైన భూములకి ఏడాదికి రూ.12 వేలు.. భూమిలేని రైతు కూలిలకి కూడా ఏడాదికి పన్నెండు వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తిచేసి తీరుతామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి కావాలసిన నిధులు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. ప్రాజెక్టు ద్వారా ఇబ్బందులు పడే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలనేది మా ప్రభుత్వ పాలసీ అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చిందని దుయ్యబట్టారు.రేషన్ కార్డుల జారీపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. నారాయణపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న నేపథ్యంలో రకరకాలుగా కొందరు మాట్లాడుతున్నారు.. ఈ సందర్భంగా జాబితాలో మీ పేర్లు లేవని కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు.. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మకండని సూచించారు. ఎవ్వరు ఆందోళన చెందవద్దని.. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఈ సారి లిస్టులో పేర్లు రాని వారు మళ్లీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని మరోసారి బలంగా చెప్పారు.

## సినీ పరిశ్రమలో ఐటీ సోదాల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. నిర్మాణ సంస్థల ఆదాయం, పన్ను చెల్లింపు మధ్య తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పలు సంస్థలకు చెందిన వ్యాపార లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లను కూడా ఐటీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పలు పత్రాలను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక ఆధారాలతో కేసు నమోదు చేశాకే సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 55 బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. సంక్రాంతికి భారీ బ్జడెట్‌తో సినిమాలు తెరకెక్కించిన నేపథ్యంలో దిల్ రాజు నివాసంలో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. గేమ్‌ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం.. సినిమాల నిర్మాణానికి భారీగా వెచ్చించినట్లు చెబుతున్నారు. ఈ రెండు చిత్రాల కలెక్షన్ల నేపథ్యంలో తనిఖీలకు ప్రాధాన్యం సంతరించుకొంది.

# అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ ను అన్ని రంగాల్లో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకెళ్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ న్యూ బస్టాండ్ రోడ్ హనుమాన్ టెంపుల్ దగ్గర హన్మకొండ 10వ డివిజన్ లో మూడున్నర కోట్లతో స్మార్ట్ సిటీ లో భాగంగా రోడ్లు, డ్రైనేజ్ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని 10వ డివిజన్ ని కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొన్ని డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇకముందు కూడా ఇంకెన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని అన్నారు.పశ్చిమ నియోజకవర్గ



అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్ వరంగల్ కు మరిన్ని నిధులు తీసుకొచ్చి వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, రోహిత్ సింగ్ టాగూర్, తోట పవన్,10 డివిజన్ అధ్యక్షులు శోభన బోయిన కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్, మంద రాకేష్, పల్లం రమేష్, మాడిశెట్టి సతీష్, జఫర్ ఖాన్ ,షేక్ యాకూబ్, నజీర్ బాయ్, శశి గౌడ్, ఠాకూర్ రాజ్ కుమార్ సింగ్ ఠాకూర్, నారాయణ సింగ్, నిలేశ్వర్ సింగ్, బజరంగ్ సింగ్, సోమిరెడ్డి సాబ్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్, తోట ప్రకాష్ అంబటి కుమార్ స్వామి, తోట శ్రీనివాస్, కరువు దశరథం, తోట శ్రీనివాస్, బొల్లం అశోక్ , బండారి మహేందర్, ఫోన్ లక్ష్మణ్ తదతరులు పాల్గొన్నారు.

# 807కిలోల గంజాయిని దహనం చేసిన పోలీసులు



**హనుమకొండ, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని దహనం చేశారు. 32కేసుల్లో స్వాధీనం చేసుకున్న దాదాపు రూ.2.1కోట్ల విలువ గల 807కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్లో గంజాయిని దహనం చేశారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు గ్రామస్తులవద్దకు వెళ్లి మీరు దేనికి దరఖాస్తు చేసుకున్నారు.... లిస్ట్ లో పేరు వచ్చిందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. లిస్టో పేరు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి





దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించడం జాతుగుతుందని అలాగే భూమి లేని, ఉపాధి హామీ పనులకు వెళ్లే నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల రేషన్ కార్డులు, 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇల్లు అందించనుందని ఇంకా ఎక్కువైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామ సభలలో నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామస్తులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్నపెండ్యాల గ్రామం జాతీయ రహదారికి అనుకోని ఉన్నందున త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామానికి సాగు నీరు అందించేందుకు 2కోట్ల చెక్ డ్యామ్ నిర్మించి సాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. చిన్నపెండ్యాల నుండి పెద్దపెండ్యాల రోడ్డుకు త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. చిన్న పెండ్యాల గ్రామంలో 4లైన్ల రహదారి నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామం మొదటి నుండి రాజకీయంగా అండగా ఉంటుందని చిన్నపెండ్యాల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, ఇతర మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎంకు అనూహ్య స్పందన

**పరకాల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** డయల్ యువర్ పరకాల డిపో మేనేజర్ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ముఖ్యంగా పరకాల నుండి మల్లంపల్లి వయా, శాయంపేట, ప్రగతి సింగారం, కాట్రపల్లి మీదుగా బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా కోరారని, అదేవిధంగా పరకాల నుండి నేరుగా హైదరాబాదుకు బస్సులు నడిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారని, పైన కోరిన విధంగా పనులన్నీటిని పరిష్కరిస్తానని డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశ్రీ, సి ఆర్ సి తదితరులు పాల్గొన్నారు.

# 36వ జాతీయ రోడ్ భద్రత మహెూత్సవం-2025 పోస్టర్ విడుదల...



**కరీంనగర్ జిల్లా, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** 36వ జాతీయ రోడ్ భద్రతా మాసోత్సవం -2025 పోస్టర్, బ్యానర్స్ ను కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణల చేతుల మీదుగా స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్ర రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ విడుదల చేశారు. డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎమ్.వి.ఐ రవి కుమార్ మరియు ఆర్టీవో అధికారులు ఉన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- విలీన గ్రామాలు అభివృద్ధి ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు
- మహిళల, కోలాటాల నడుమ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యేని ఘన స్వాగతం పలికారు





**హనుమకొండ, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్, గుండ్ల సింగారం, భగత్ సింగ్ నగర్, విజయలక్ష్మి కాలనీ, పెగడపల్లి గ్రామాలలో రూ. 3 కోట్ల 31లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి గారితో కలిసి శంకుస్థాపన చేశారు. తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం, రైతులకు ఈ నెల జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం క్రింద ఏడాదికి రూ. 12000 ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు. డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య వివరిస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగళి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన - సింగిలాల్, పాక్స్ చైర్మన్ మెరుగు రాజేష్, మండల అధ్యక్షుడు మదాసి అజయ్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాలుబోల రవీందర్, తారమ్మ, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట తిరుపతి, సీనియర్ నాయకులు పొలం అనిల్ రెడ్డి, నమిండ్ల భాస్కర్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఎన్టీఆర్ నగర్ రోడ్డు పనులు ప్రారంభం

**నర్సంపేట, జనవరి 22,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎన్టీఆర్ నగర్ సిసి రోడ్డు మరియు డ్రైనేజీ గురించి ఎమ్మెల్యే మాధవరెడ్డితో అడిషనల్ కలెక్టర్ మరియు ఆర్డిఓ చైర్ పర్సన్ అండ్ కమిషనర్ తో ఎన్టీఆర్ నగర్ ప్రజలు వర్షాకాలంలో ఎంతో రాకపోకలతో ఇబ్బంది అవుతున్నది వారికి కచ్చితంగా సిసి రోడ్డు మరియు డ్రైనేజీ వేస్తూ సౌకర్యం కల్పించాలని మాట్లాడడం జరిగినది.అలాగే పోయిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఎన్టీఆర్ నగర్ సీసీ రోడ్డు గురించి హామీ ఇచ్చినట్టు గుర్తు చేసి తప్పనిసరిగా రోడ్డు వేయాలని కోరడం జరిగినది. ఎమ్మెల్యే స్పందించి ఫిబ్రవరి నెలలో సీసీ రోడ్డు కార్యక్రమము మొదలుపెడతామని చెప్పి హామీ ఇచ్చినారు వారికి కౌన్సిలర్ మహబూబ్ పాషా మరియు ఎన్టీఆర్ నగర్ తరఫునుంచి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు చెప్పడం జరిగినది అన్నారు.



# త్రాగు నీళ్ళు రాక మహిళల ఇక్కట్లు

**- స్పందించని మిషన్ భగీరథ అధికారులు**



**బయ్యారం, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని గంగబజార్ కాలనీలో గత వారం రోజులుగా నీళు ్లరాక అవస్థలు పడుతున్న మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో ఆడబిడ్డలు అరిగోస పడుతున్నారు.బిందెడు నీళ్ల రాక ముందే పంపులు ఆపేస్తున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. నల్ల నీరు రాలేదని అడిగితే మిషన్ భగీరథ అధికారులు స్పందించడం లేదని చెబుతున్నారు.తాగు నీటి కోసం జనం అష్టకష్టాలు పడవలసిన దుస్థితి నెలకొంది. సంక్రాతి పండుగ దగ్గర నుండి మంచి నీళ్ళు రాకపోవడంతో అష్ట కష్టాలు పడాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగు నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# పలు గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు

**- నాలుగు గ్యారంటీల లబ్ధిదారుల ఎంపిక**







**వెల్గటూర్, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రజాపాలన లో భాగంగా బుధవారం శానబండ, తాళ్లకొత్తపేట్, గుల్లకోట, పాత గూడూర్,సూరారం, కోటిలింగాల, పాశిగాం గ్రామలలో గ్రామ సభలను ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు గ్యారంటిలకు సంభందించిన లబ్ధిదారుల గ్రామసభ ద్వారా ఎంపికైన వారి పేర్లను అధికారులు చదివి వినిపించారు. మరియు నాలుగు గ్యారింటిల నూతన దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి కె. జైసింగ్, మరియు వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పైడిపల్లి గ్రామములో ఉచిత పశు వైద్య శిబిరం

**- డాక్టర్ శ్రీ ప్రియ, మనోజ్ కుమార్**

**వెల్గటూర్,జనవరి 22 (పి.సీ.డబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశువైద్యాధికారులు డాక్టర్ శ్రీ ప్రియ, డాక్టర్ మనోజ్ కుమార్ బుధవారం నిర్వహించారు.77 పశు వులకు (ఆవులు, ఎడ్లు) 59 గేదెలకి గర్భ కోశ మరియు చూడి పరీక్షలు చెయ్యడం జరిగింది మరియు లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేశారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు గంగుల నాగేష్, గాలి హరీష్, సంఘ సత్తయ్య, రాయమల్లు, లచ్చయ్య, పాపయ్య, కూనచంద్ పశు వైద్య సిబ్బంది వి.ఎల్.ఓ. ఎ. మధు మోహన్ రావ్, నాగరాజు,వి.ఎ. రామ్ కుమార్, ఓ.ఎస్.లు. నారాయణ, చంద్రయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.



# లక్ష ఉత్తరాలతో భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమం

**● ధర్మ సమాజ్ పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు సదానందం డిమాండ్**





**వీణవంక, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమాన్ని కొనసాగిస్తూ లక్ష ఉత్తరాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపించడం ద్వారా ప్రజల డిమాండ్స్ ని తెలియజేస్తున్నామని వీణవంక మండల అధ్యక్షులు సదానందం అన్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ మనదేశంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ఇప్పటికీ కూడా రిపబ్లిక్ డే అంటే భారత రాజ్యాంగ అమలు దినోత్సవం అని రాజ్యాంగంపై ప్రజలను చైతన్య పరచడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రిపబ్లిక్ డే రోజున ప్రతి జాతీయ జెండా వందనం వద్ద భారత రాజ్యాంగ పుస్తకాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేస్తూ, మరియు భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించాలి. విద్యాసంస్థల్లో తప్పనిసరిగా భారత రాజ్యాంగ పీఠికను ఉదయం ప్రార్ధన సమయంలో ప్రతిజ్ఞగా చదివించాలని అన్నారు. ఈ మూడు డిమాండ్ లపై ప్రత్యేక జీవో విడుదల చేసి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసి జనవరి 26 నాడు అమలు చేసే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఉత్తరాలలో భాగంగా ఈ డిమాండ్ లేఖ ను లక్ష మంది పౌరులం రాస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపిస్తున్నామని అన్నారు. వీణవంక మండల అధ్యక్షులు సదానందం, అనిల్,రవికిరణ్, వినయ్, రాజు, పృథ్వీరాజ్, రమేష్,చందు, రాజేంద్రప్రసాద్, కుమార్ ,మహేష్ మరియు నర్సింగాపూర్ గ్రామ యువకులు డి.ఎస్.పి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో "భారత రాజ్యాంగం - లౌకిక వాద పరిరక్షణ" అనే అంశంపై సెమినార్



**కాప్రా,జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 21 1 2025 సాయంత్రం 7 గంటలకు కమలానగర్ సిఐటియు ఆఫీస్ హాల్లో "భారత రాజ్యాంగయ లౌకికవాద పరిరక్షణ" అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. సెమినార్ ముఖ్య వక్తగా ప్రముఖ రచయిత, నవతెలంగాణ దిన పత్రిక సంపాదక వర్గ సభ్యులు శ్రీ ఆనందాచారి ప్రసంగించారు. ముందుగా సెమినార్ కు ఆహ్వానం స్ఫూర్తి గ్రూపు నాయకులు శివన్నారాయణ వేదిక పైకి ఆహ్వానించారు. సెమినార్ కు స్ఫూర్తి గ్రూపు నాయకులు జంపాల శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మరొక ఉపన్యాసకులుగా పాల్గొన్నారు. అధ్యక్షులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విశిష్టత దాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను వివరంగా తెలియజేయడం జరిగింది. ముఖ్య అతిథి ఆనంద ఆచారి మాట్లాడుతూ భారత రాజ్యాంగం లౌకికవాదం అనేవి భారత ప్రజల మనోభావాలనుండి, వారి జీవన పోరాటాల నుండి ఏర్పడ్డాయని అన్నారు. బ్రిటిష్ వారు రాక మునుపు ఆ తర్వాత కూడా భారతదేశం వివిధ రాజుల పరిపాలనలో సాగిందని అన్నారు. భారతదేశం బ్రిటిష్ వారు రాకముందు ఒక దేశంగా లేదని దాన్ని బ్రిటిష్ వారు వచ్చిన తర్వాత చాలా భాగాలను బ్రిటిష్ పాలన కిందకు తీసుకొచ్చారని చెప్పారు. అయితే బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా పోరాటం చేయటం ద్వారా ఐక్యతను చాటారని చెప్పారు. భారత స్వాతంత్ర పోరాటం ఫలితంగానే భారతీయులందరూ ఒక దేశంగా రూపొందే అవకాశం వచ్చింది. భారతీయతలోని లౌకిక తత్వం తమ అంతర్భాగంగా దీర్ఘకాలంగా కొనసాగిందని చెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో వీటన్నింటిని పరిగణలో తీసుకొని రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. దానిని సుప్రీంకోర్టులో కూడా ఇదే దృక్పధాన్ని చాటి చెప్పిందని చెప్పారు. స్వాతంత్ర పోరాట సమయంలోనే మతాన్ని రాజకీయాలుగా కలగలిపి చూసే ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించింది.భారత రాజ్యాంగం తమ రాజ్యాంగం కాదని భారతదేశానికి మనువాద రాజ్యాంగమే శరణ్యమని దానినే పునరుద్ధరించాలని లక్ష్యంగా పనిచేస్తున్నది. నేటి పాలకులు అదే దృక్పథంతో భారతదేశం యొక్క లౌకిక స్వభావాన్ని, రాజ్యాంగ మౌలిక లక్షణాలని నాశనం చేయడం కోసం శతవిధాల ప్రయత్నిస్తున్నది. దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడి నేటి పాలకుల దుర్మార్గాలను వెనక్కి నెట్టాలని చెప్పారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశాన్ని ఐక్యంగా నిలిపి ముందుకు నడిపిస్తున్నదని చెప్పారు. మతపర దేశంగా మారిన పాకిస్తాన్ అంతర్గతంగా అనేక తెగల సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉగ్రవాద దేశంగా మారిందన్నారు. స్ఫూర్తి గ్రూపు రిపబ్లిక్ దినోత్సవం వివిధ రూపాల్లో జరుపుతున్నదని చెప్పారు. రిపబ్లిక్ దినోత్సవం రోజున జమ్మిగడ్డలో సభను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, గిరీష్, సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. అనంతరం పూలే అంబేద్కర్ స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గోవిందరావు వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

# జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి స్వాగతం పలికిన ఉప్పరి అజయ్...



**కరీంనగర్ జిల్లా,జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి నల్లమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డికి, 53వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పరి అజయ్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లోని హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ఉప్పరి అజయ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఘనంగా సన్మానించారు. అనంతరం రేణికుంట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే ఉద్దేశం గా అంకురార్పణ చేసింది అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అత్యధికంగా గెలిపించాలని కోరారు.

# చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే రికవరీ అవుతాయని వెల్లడించిన రామగుండం సిపి శ్రీనివాస్



**రామగుండం, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మొబైల్ రికవరీ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. కమిషనరేట్ లో రికవరీ అయిన 200 మొబైల్ ఫోన్లను యజమానులకు అందజేశారు. వీటి విలువ సుమారు 25లక్షలు ఉంటుందని సిపి తెలిపారు. ఇప్పటివరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 5280 కేసులు నమోదు కాగా 1538 మొబైల్ ఫోన్లను వారి యజమానులకు సిపి అందజేశారు . మొబైల్ ఫోన్ల రికవరీలో సీఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగ పడుతున్నదని అన్నారు. మొబైల్ ఫోన్లో రికవరీ కి కృషి చేసిన పోలీసులను సిపి అభినందించారు. కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేట్ తగ్గిందని పోలీసులు పనితీరు పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# రేషన్ కార్డులపై ఆందోళన అవసరం లేదన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

**● అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టీకరణ**





**కరీంనగర్ జిల్లా, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేషన్ కార్డుల పై ఆందోళన అవసరం లేదన్నారు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పాత రేషన్ కార్డులను తొలగించే ప్రసక్తే లేదని, అర్హులైన నిరుపేదలందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. మానకొండూర్ నియోజకవర్గం రేణికుంట, చొప్పదండి నియోజకవర్గం నారాయణపూర్, వేములవాడ నియోజకవర్గం రుద్రంగి, ధర్మపురి నియోజకవర్గం జైన గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల పై గందరగోళం, ఆందోళన అవసరం లేదన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. కుల గణన, ప్రజా పాలన, ప్రజావాణి, మీ సేవలో ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే పదేళ్లుగా రేషన్ కార్డులు రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి కొత్తగా రేషన్ కార్డులు ఇస్తుందని, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం ఇయ్యబోతున్నామని చెప్పారు. ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున త్వరలో సన్నబియ్యం ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు.

# 44,వ డివిజన్లో ప్రజా పాలన వార్డు సభకు అధిక సంఖ్యలో పాల్గొన్న వార్డ్ ప్రజలు...





**కరీంనగర్ టౌన్, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 44వ డివిజన్ లో ఈరోజు నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర పథకాల ప్రధాన అమలుకై డివిజన్ సభ నిర్వహణ, పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ లత సమక్షంలో ఎవరికైతే గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రాణి వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, మరోసారి లిస్టులో పేరు రానివారికి, రేషన్ కార్డులో పేరు లేని వారికి పేరు నమోదు చేసేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కార్యక్రమంలో డివిజన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన వివేకానంద విద్యాలయము విద్యార్థి



**గంగాధర, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర లో రాష్ట్రస్థాయి జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వివేకానంద విద్యాలయం విద్యార్థి46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లాలోని డా.బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ లో కరీంనగర్ జట్టు తరపున గంగాధర మండలకేంద్రంలోని వివేకానంద విద్యాలయం విద్యార్థి ఎల్.సాయి చరణ్ పాల్గొనడం జరిగింది. ఇట్టి పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ జట్టు అత్యంత ప్రతిభ కనబరచి ఫైనల్ లో వరంగల్ జట్టు తో తలపడి ప్రథమ స్థానం లో (గోల్డ్ మెడల్ ) విజయం సాధించడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్ రావు మరియు బసరవేణి లక్ష్మణ్ తెలిపారు.రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని చైర్మన్ లక్ష్మారెడ్డి,డైరెక్టర్ అనంతరెడ్డి గార్లు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో పాల్గొని పథకాలు సాధించేలా కృషి చేసినందుకు పి. ఈ. టి శివాజీ ని కూడా అభినందించారు. విద్యార్థులు భవిషత్ లో ఎన్నో ప్రతిభలను చూపి క్రీడారంగంలో మరింత రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి , నర్సింగరావు , మరియు పాఠశాల అధ్యాపక బృందం ఆశాభావం వ్యక్తం చేసి అభినందించారు.

# విశ్వవిద్యాలయాలను విధ్వంసం చేసే యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి: రాథోడ్ సంతోష్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 22,(పిసిడబ్ల్యూ న్యూస్):** విశ్వవిద్యాలయాల్లో సంస్కర ణల పేరుతో యూజీసీ రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళ తాయని రాష్ట్రాల యొక్క హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకవచ్చిందని దీన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డిమాండ్ ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతు యుజిసి గైడ్ లైన్స్ పై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూన్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో ధ్వంసం అయితాయని అన్నారు.దీని వలన ముఖ్యంగా విసి ల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం, వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరో కరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది. వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు. కానీ, తాజా ముసాయిదా ప్రకారం.. వీసీల నియమకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదు. గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారు. ఇక వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయం లోకూడా యుజిసి మార్పులు చేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం, వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్ గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ, ముసాయిదాలో దీన్ని తొలగించారు. వీసీ కోసం పారిశ్రామికవేత్తలతో పాటు,వివిధ నైపుణ్యం మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. అంటే వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉంది ఇది వాళ్లకు అనుకూలమైన వ్యక్తులను వి సీ లాగా నియమించే కుట్ర ఉందని అన్నారు.దీనితో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేష న్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్ డీ చేసి సబ్జెక్టుతో సంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాదించే అవకాశం ఉంది. ఇప్పటికే వాళ్లకు అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా సిలబస్ మార్పులు కూడా జరుగుతాయని అన్నారు. యూజీసీ ముసాయిదా ద్వార వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్ర దాగి ఉందని అన్నారు. ఈ గైడ్ లైన్స్ వెనక్కి తీసుకోనే వరకు ఎస్ ఎఫ్ ఐ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ పొరటంలో విద్యార్థులు,ప్రొఫెసర్ లు,భాగస్వామ్యం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పథకాల అమలుకై లబ్ధిదారుల ఎంపికలో యంత్రాంగం నిబద్ధతో పని చేయాలి



**పరకాల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాహితం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లో లబ్ధిదారుల ఎంపికలు యంత్రాంగం సానుకూల దృక్పథం నిబద్ధతో పని చేయాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ అన్నారు. బుధవారం గ్రామసభల కార్యక్రమంలో భాగంగా 3,4,15,16,17,22 వాడులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానం నందు కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ సుష్మ మాట్లాడుతూ.. తొలి జాబితాలో పేరు నమోదు కాని వారు ఈ గ్రామసభను సద్వినియోగం పరుచుకుని నూతనంగా దరఖాస్తులు అందించాలని, అలాగే ఆయా అవార్డులకు సంబంధించిన అధికారులు దరఖాస్తుదారులకు వచ్చే సందేహాలను నివృత్తి పరిచి ప్రజాహితమైన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలని ఆమె అన్నారు. అదేవిధంగా నేడు (గురువారం) సి ఎస్ ఐ స్కూల్ ఆవరణలో ఉదయం 10:30 కు1,2,12,13,14 వార్డులలో గ్రామసభ ఉంటుందని, ప్రజలు సద్వినిగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, వాడు కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, ఆర్పి జయంతిలాల్, భద్రయ్య, పురంల సంతోష్, బండి రమాదేవి-సారంగపాణి, చందుపట్ల సుజాత, సాయి తిరుపతి రెడ్డి, ఆర్వో రఘు, టిపిఎస్ ఎంఏఈ ఖురేషి, ఏఈఓ శైలజ, మెప్మా ఏడిఎంసీ సతీష్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, హెల్త్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే గ్రామ సభలు

- ప్రజా పాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**టేకుమట్ల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే ఈ గ్రామ సభలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం గ్రామ సభలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదని, సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో పనస అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ఐ సంతోష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, వైనాల రవీందర్, కత్తి సంపత్, దొంతుల శ్రీనివాస్, వంగ నరేష్, కొలుగూరి అనిల్, కోరే చందు,పండుగ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఓరియంట్ కాలనీలోకార్మికులను నిలువు దోపిడీ చేస్తున్న వ్యాపారస్తులు?

- ప్రభుత్వ అధికారులు కాలనీ వ్యాపారస్తులపై నిగా పెట్టండి?
- సాధారణ ధరలకు అమ్మకుంటే ఆందోళనకు సిద్ధమంటున్న కార్మిక కుటుంబాలు?




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 22(పిసీడబ్ల్యూ న్యూస్):** దేవాపూర్ అంటే ఒకప్పుడు మారుమూల పల్లె ప్రాంతం అది. నేడు మంచిర్యాల జిల్లా వ్యాపారస్తులతో పోటీ పడుతున్నారు దేవాపూర్ వ్యాపారస్తులు?. దేవాపూర్ గ్రామస్తులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తూ వారికి కావలసిన సరుకులను కొనితెచ్చుకుంటారు. అదే ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కాలనీలో గల వ్యాపారస్తులతోపాటు కార్మిక కుటుంబాలు కర్మాగారానికి చెందిన మూడు బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తూ వారికి కావలసిన సామాను కొనుగోలు చేసుకుంటూ ఉంటారు. అయినప్పటికీ కూడా కాలనీ వాసులకు అత్యవసరం అయినప్పుడు కాలనీలో ఏర్పాటు చేసిన వ్యాపారస్తుల దగ్గర సామాను కొనుగోలు చేస్తారు. ఇదే అదనుగా చూసుకొని కొందరు వ్యాపారస్తులు అధికారుల అండ దండలతో ఇష్టం వచ్చిన రీతిలో అధిక ధరలకు అమ్ముతున్నారని కార్మికుల కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. ఉదాహరణకు గ్రామంలో టెంకాయ ఒకటి 15 రూపాయలు అయితే కాలనీలో 20 రూ.లు. పెరుగు ప్యాకెట్ గ్రామంలో 15 రూపాయలు కాలనీలో 19 రూపాయలు ఇలా ఎన్నో వస్తువులపై అధిక ధరలు పెంచి కాలనీ వాసులకు అమ్ముతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు కాలనీవ్యాపారస్తులపై నిగా పెట్టాలని కార్మికుల కుటుంబాలు వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఓరియంట్ సిమెంట్ కర్మాగారం అధికారులు కూడా పరిశీలించాలని వేడుకుంటున్నా రు. కాలనీ నుండి గ్రామంలోకి వెళ్లలేరు అని ధరలు పెంచి అమ్మటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## గడ్డిగూడెం తండా గ్రామ పంచాయితీలో గ్రామ సభను నిర్వహించిన ఎంపిఓ పార్థసారధి



**మహబూబాబాద్, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ గడ్డిగూడెం తండా గ్రామంలో ఎంపిఓ పార్థసారధి అధ్యక్షతన ప్రజా పాలన గ్రామ సభను పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, నమోదు కాని వారు ఈనెల 25 వరకు అర్జీల సేకరణ ఉంటుందని, అనంతరం 26 తరువాత లబ్ధిదారుల పూర్తి ఎంపిక నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి రంజిత్ కుమార్, గ్రామ కార్యదర్శి ఎస్ నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బి శంకర్, సిసి శ్రీదేవి, వివో ఏ ఉమా, ఆశా వర్క ర్ హసీనా కారోబార్ ఎం దేవేందర్, గ్రామ సిబ్బంది పాల్గొని సభను శాంతియుతంగా నడిపినారు. ఈ సభకు మహిళలు పురుషులు, వృద్ధులు అధిక సంఖ్యలో వచ్చి వారి సమస్యలను విన్నవించి అప్లికేషన్లు ఇచ్చినారు.



## దశదినకర్మలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



**టేకుమట్ల, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్లలోని దుబ్యాల గ్రామంలో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ రావు అమ్మమ్మ బిల్లకంటి రమణమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి మృతురాలి దశదినకర్మలో పాల్గొని వారికి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, మధుకర్ , శ్యామ్, మాధవ రావు, గుండెబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అనాధలైన పిల్లలకు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ 30 వేల సాయం!



**గంగాధర, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం తిప్పాయపల్లె గ్రామంలో విద్యాబుద్ధులు నేర్పే హెడ్మాస్టర్ తనలోని మంచితనాన్ని చాటుకున్న సంఘటన జరిగింది, ఆరు నెలల క్రితం కొత్తపెల్లి కిషన్-పూజ చనిపోవడంతో అనాధలుగా మారిన వారి పిల్లల క్షేమాభివృద్ధి కోసం ఈరోజు తిప్పాయిపల్లి గ్రామంలో సేవలందిస్తున్న ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సత్యం సార్ 30,000 నగదు ఇవ్వడం జరిగింది. సత్యం సార్ కు గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపినారు.

## 54వ డివిజన్ కాశ్మీర్ గడ్డ రైతుబజార్ ప్రజా పాలనా వార్డ్ సభలో పాల్గొన్న సుడా చైర్మన్..



**కరీంనగర్ టౌన్, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలనా వార్డ్ సభలో భాగంగా ఈరోజు నగరంలోని 54 వ డివిజన్ రైతు బజార్ కాశ్మీర్ గడ్డ కరీంనగర్ లోని కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ కలిముద్దీన్ డివిజన్ కార్పొరేటర్ ఇఫరా తాహెర్ ఎక్స్ కార్పొరేటర్ సాజిద్ అలీ కాంగ్రెస్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ కరీం, రజి, ఇర్షాద్, సాబీర్, ఆఫ్జల్ బియాబానీ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం

- డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

**నర్సంపేట, జనవరి 22,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ మోటార్ వేకిల్ ఇనిస్పెక్టర్ ఆర్. శోభన్ బాబు ముఖ్య అతిథి గా హాజరై డిపో లో పనిచేస్తున్న డ్రైవర్ సోదరులకు, అందరి ఉద్యోగులకు డ్రైవింగ్ చేసే సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ఉద్యోగులు డ్యూటీ కి వచ్చే ముందు ఇంటికి పోయేముందు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని కోరారు. అనంతరం ఉత్తమ డ్రైవర్ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ , సూపర్ వైజర్లు డిసి నారాయణ, ఏడిసి లు, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఎస్డిఐ వెంకటేశ్వర్లు, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాస్టర్ ప్లాన్ లే ఔట్ లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దు



**జగిత్యాల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాస్టర్ ప్లాన్ లే ఔట్ లేకుండా నిర్మాణాలు చేపట్ట వద్దు అని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. పట్టణ 10,25,26,27,39 వార్డులలో TUFIDC నిధులు 80 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .జగిత్యాల బీట్ బజార్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ లో 35 లక్షలతో మరుగుదొడ్లు,మిగులు పనులు పూర్తి కి శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు మాస్టర్ ప్లాన్,లె ఔట్ లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దు.రియల్ వ్యాపారులు లేఅవుట్ ప్రకారం స్థలాలు విక్రయించాలి, మున్సిపల్ అధికారులు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు అనుమతులు చేపట్టాలి. మార్కెట్ అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యం అయింది. నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల ను జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగింది అని ముఖ్యమంత్రి విదేశీ పర్యటన పూర్తి కాగానే గెజిట్ కూడా వస్తుంది అని అన్నారు. జగిత్యాల ప్రజల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు నిదులు మంజూరు చేయటం జరిగింది,రాబోయే రోజుల్లో ప్రతి వార్డుకు మరిన్ని నిధులు మంజూరు చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు భారతి రాజయ్య,ఆరుముళ్ళ నరసమ్మ (పవన్), రజీయుద్దీన్, అస్మా అంజుమ్ షకీల్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,తాజుద్దీన్,AE శరన్ ,కౌన్సిలర్ లు, నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం



**జగిత్యాల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్. స్వామీ వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మున్సిపల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆవిష్కరించి, స్వామీ వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. యువత వివేకానందుడి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. స్వామీ వివేకానంద సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారన్నారు. స్వామి వివేకానంద కోరుకున్నట్లు యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ. స్వామి వివేకానంద సమాజానికి చూపిన మార్గం ఆచరణీయమని , మన భవిష్యత్తుకు మనమే కర్తలమని స్వామి వివేకానంద చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కుల మత జాతి ప్రసక్తి లేకుండా అందరిలో దైవాన్ని చూడాలని, దీనుల్లో భగవంతుడిని చూడటమే నిజమైన ఆరాధన అని వివేకానంద చెప్పేవారని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. యువత మంచి అలవాట్లతో ఉన్నత వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలని స్వామి వివేకానంద అభిలషించేవారని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, డా. రవిబాబు, నాగేశ్వర్, కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్, గుర్రం రాము, దాసరి లావణ్య, పద్మావతి పవన్, బొడ్ల జగదీష్, నాయకులు చెట్పల్లి సుధాకర్, కొమురవెల్లి లక్ష్మి నారాయణ, స్వామి వివేకానంద సమితి సెక్రటరీ మ్యన మహేష్, టివి సూర్యం, నరేందర్ రావు, రామకృష్ణ, ఏ సి ఎస్ రాజు, సుధాకర్ రావు, గంగారాం, కత్రోజ్ గిరి, శరత్ రావు, రంగు మహేష్, రామకృష్ణ రెడ్డి, పోతునుక మహేష్, ఏనుగంటి రవి, క్రాంతి, చిట్ల మనోహర్, జంగిలీ శశి, సంకే మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రస బసగా మారిన వేపచెట్టు తండా గ్రామసభ

**● ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను షరతులు లేకుండా అందరికీ అందించాలి ● మాజీ సర్పంచ్ పద్మావతి వెంకన్న**

**ఖానాపురం,జనవరి 22,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలో వేప చెట్టు తండా లో ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా తో పాటుగా రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఎగ్గొట్టిన 17500 కూడా రైతులకు ఖాతాల్లో జమ చేయాలని పట్టుబట్టిన రైతులు అనర్హులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటే ఎలా అని మండిపడిన ప్రజలు గ్రామస్తులు దరఖాస్తుదారుల పేర్లు చదివి మమ అంటే ఊరుకునే ప్రసక్తి లేదని ఎంపికైన లబ్ధిదారుల పేర్లు చెప్పాల్సిందే అంటూ పట్టుబట్టిన తండావాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు అవి కమిటీల్లాగా లేవని, కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసుకునే పార్టీ కమిటీ లాగా ఉన్నాయని గ్రామసభ వేదిక ద్వారా తప్పు పట్టిన తండావాసులు ప్రజల ప్రశ్నలకు సమాధానాలకు చెప్పలేక నీళ్లు నమిలిన మండల అధికారులు లబ్ధిదారుల పేర్లు చెప్పకుండానే అర్ధాంతరంగా ముగిస్తూ చేతులు దులుపుకున్న ప్రభుత్వం,అధికారులు అని మాజీ సర్పంచ్ అన్నారు.



# గ్రామ సభ ద్వారా అర్హత పొందిన వారికే పథకం వర్తింపు



**జగిత్యాల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ సభలో అర్హత పొందిన వారికే పథకాలు వర్తిస్తాయని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్. బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.అలాగే అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని .కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభలు ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. జనవరి 26 తారీకు నుండి ఈ పథకాలు ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతినిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో. ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర మండలంలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం రూ. 1.20 కోట్ల (ఒక కోటి ఇరవై లక్షల) నిధుల మంజూరు

**గంగాధర, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కరీంనగర్ ఎంపీ మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో, గంగాధర మండలంలోని 30 గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ. 1.20 కోట్ల (ఒక కోటి ఇరవై లక్షల) నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర మండల బీజేపీ శాఖ తరపున బండి సంజయ్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.గత సంవత్సరం 10 గ్రామపంచాయతీలలో రూ. 55 లక్షల నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టగా, ఈసారి కోటి 20 లక్షల నిధులు మంజూరు చేయడం విశేషం.

# బిసి జాతీయ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రాల సంతోష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: బీసీ జాతీయ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇల్లంతకుంట మండలానికి చెందిన నాగ సముద్రాల సంతోష్ నియమిస్తున్నట్లు బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరశురాం బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్ ఇట్టి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగసముద్రాల సంతోష్ బిసి ల అభ్యున్నతి, బిసి విద్యార్థుల కోసం నిరంతరం పని చేస్తానని, నాపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటానని బిసి విద్యార్థుల సంక్షేమం,హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. ఇట్టి అవకాశం అందించిన బిసి జాతీయ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు మేకల పర్శరాములు, బిసి జాతీయ సంఘ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కాసార్ల అరుణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిసి జాతీయ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, వేములవాడ అర్బన్ బీసీ జాతీయ సంక్షేమ సంఘం మండల కార్యదర్శి సామల రమేష్, వీర్నపల్లి బీసీ జాతీయ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమల్ల పరుశరాములు, సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు శీర్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా గ్రామసభలు

**● గన్నేరువరంలో అధికారులతో వాగ్వివాదం ● అర్హులకు మొండిచేయి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, 22జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలోని పారువెల్ల, గుండ్లపల్లి,గుండ్లపల్లి స్టేజి, గోపాల్పూర్,యాస్వాడ పాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలు వాడి వేడిగా కొనసాగాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రేషన్ కార్డుల్లో అర్హులను గుర్తించలేదని అధికారులను నిలదీశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తూ నిరుపేదలైన వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎందుకు గుర్తించలేదని పలువురు మండిపడ్డారు. తనకు ఉండబోధమంటే ఇల్లు లేదని, ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంటే అర్హుల జాబితాలో తన పేరు లేదని బోయిని స్రవంతి అనే మహిళ తన గోడును వెల్లబోసుకుంది. అలాగే పారువెల్లలు సైతం అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ రామానుజ చార్యులు, తాసిల్దార్ ఇప్ప నరేందర్, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్,ఏఓ కిరణ్మయి, కార్యదర్శి వెంకట్ రెడ్డి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని కావ్య శ్రీకు జిల్లాస్థాయి ఆంగ్ల ప్రతిభ పాటవ పోటీల్లో ద్వితీయ బహుమతి

**జగిత్యాల, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ జిల్లా స్థాయి పోటీల్లో గర్ల్స్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న కావ్య శ్రీ య బహుమతి సాధించారు ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం జ్ఞాపిక ధ్రువ పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో విజయాలు సాధించి అభివృద్ధి చెందాలని విద్యార్థులు మరింత ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. రామానుజన్. తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జయశ్రీ శ్రీలత సారాబేగం ఉమా రాణి రాజేందర్ జుబేర్ కమలాకర్ రెడ్డి కరుణాకర్ రాధిక సత్యనారాయణ ఉమేరా బేగం తదితరులు పాల్గొన్నారు.

# 49వ డివిజన్‌లో ప్రజా పాలన, డివిజన్ సభ కార్యక్రమం నిర్వహణ






**కరీంనగర్ టౌన్, జనవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం 49వ డివిజన్‌లో ప్రజా పాలన, డివిజన్ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఇంద్రమ్మ ఇండ్లు, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇండ్ల లోన్ల కొరకు, కొత్తరేషన్ కార్డ్స్ మరియు కార్డ్స్ రానివారు మళ్లీ దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. 49వ డివిజన్ ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది, ఈ కార్యక్రమానికి డివిజన్ ప్రత్యేక అధికారి ఎసిపి వేణు గోపాల్, సోహన్ సింగ్, కమల్ జిత్ కౌర్ కార్పొరేటర్ మున్సిపల్ బీసీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నేరువరం విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 22(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలకేంద్రం జిల్లా పరిషత్ పాఠశాల గన్నేరు వరం కు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి పత్తి వైశాలి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఈ.ఎల్.టి.ఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ ఎలక్యూషన్ పోటీలో ప్రతిమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఎంపిక కాబడిన విద్యార్థిని గ్రైడ్ టీచర్ కె. సుప్రియ (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్)ని ప్రధానోపాధ్యాయులు కే. రామయ్య అభినందించారు. వీరు సాధించిన విజయం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజీస్టు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

**పెద్దపల్లి, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజీస్టు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య విధాన పరిషత్ లో గల మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టును కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఆసక్తి గల వైద్యులు వారి యొక్క దరఖాస్తులను బయోడేటా తో పాటు జిల్లా ఆసుపత్రి నందు అందించాలని, శ మిగతా వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని డిసిహెచ్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కవ్వంపల్లి కలిసిన బ్రిడ్జీ జేఏసీ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 22జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: మూడు మండలాల ప్రజల ప్రయోజనం కోసం మానేర్ డ్యాంపై కరీంనగర్ లోని లారెల్ స్కూల్ వెనుక నుండి మైసమ్మ గుట్ట వరకు బ్రిడ్జీ నిర్మాణం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో తీర్మానం చేసిన వినతిపత్రం కాపీని బుధవారం ఎల్ఎండి కాలనీ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి ఇవ్వడం జరిగింది. చొక్కారావు పల్లె నుండి బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఒక్క ఊరికి మాత్రమే ప్రయోజనమని అలా కాకుండా కరీంనగర్ లోని లారెల్ స్కూల్ వెనుక నుండి స్మశాన వాటికి పక్కనుండి మధ్యలో కిలోమీటర్ పావు బ్రిడ్జి మైసమ్మ గుట్ట వరకు గన్నేరువరం మండల కేంద్రం కు వెళ్లే విధంగా మార్చాలని కోరడం జరిగింది.మూడు మండలాల్లోని సుమారు 120 గ్రామాలకు ఉపయోకరంగా ఉంటుందని ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రిడ్జీ జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్, శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ వరాల పార్శారం, పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు పురంశెట్టి బాలయ్య ,గువ్వ వీరయ్య, చింతలపెల్లి నర్సింహారెడ్డి, జక్కనపల్లి సత్తయ్య, మల్లేశం, కుల సంఘాల నాయకులు, జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను ఎవరు పరిష్కరిస్తారు

- లింకు కెనాల్‌లో కోల్పోతున్న రైతులు
- భూ నిర్వాసితుల ఆవేదన



**రామడుగు, జనవరి 22 (పిసిడబ్ల్యూన్యూస్):** రామడుగుమండల కేంద్రంలోని లింకు కెనాల్ లో భూములుకోల్పోతున్న భూనిర్వాసితులు ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో తమ వ్యవసాయ భూములు బావులు పోతున్నప్పటికీ తమ భూ పరిహారానికి సంబంధించిన ఫైళ్లను రామడుగు తహసిల్దార్ వెంకటలక్ష్మి ఎస్ డి సి కార్యాలానికి పంపించడం లేదని భూ నిర్వాసితులు ఈగంలక్ష్మి రాగం నరసయ్య రాగం వెంకటి నీలం మల్లయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం భూ నిర్వాసితులు మాట్లాడుతూ 513/A.540 సర్వే నెంబర్లలో తమ భూములు లింకు కెనాల్ లో కోల్పోతున్నామని అందుకు సంబంధించిన పరిహారం విషయంపై నిర్వాసితులు తాసిల్దార్ వెంకటలక్ష్మి వద్దకు వెళితే మీ ఫైలు తో నాకు సంబంధం లేదు. గతంలో ఉన్న తాసిల్దార్ వద్దకు వెళ్ళండి.. మరొక్కసారి ఆఫీసుకు రా వద్దని వీరిని బయటకు పంపండని సిబ్బందికి హుకుంజారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. తమ సమస్యను అధికారికి చెప్పుకుందాం అని వస్తే తాసిల్దార్ ఇలా ప్రవర్తించటమేంటని నిర్వాసితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ విషయంపై తాసిల్దార్ వెంకటలక్ష్మిని వివరణ కోరేందుకు ఎన్నిసార్లు ప్రయత్నించిన స్పందించలేదు. ఇప్పటికైనా ఈ సమస్యను పట్టించుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు

- జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు 3వ తడి సాగునీటి విడుదల
- డీ 83, డీ 86 కాలువల సాగునీటి విడుదలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జనవరి -22(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్సారెస్పీ డీ 83, డీ 86 కాలువల సాగునీటి విడుదల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాలో డీ-83, డీ-86 కాలువల వివరాలను అధికారులు మ్యాప్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు పరిధిలో డీ-83, డీ- 86 కాలువల ద్వారా సాగు నీరు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. యాసంగి పంటకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, వారం విడిచి వారం ఆన్ ఆఫ్ పద్ధతిలో ఇప్పటి వరకు రెండు తడుల నీటిని అధికారులు విడుదల చేయడం జరిగిందని, జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడో తడి సాగునీటి విడుదల ఉన్నందున, చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సాగు నీటి విడుదల అంశంలో ఎక్కడ ఎటువంటి లోపం రాకుండా అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ సాగునీరు సమృద్ధిగా రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్, ఈఈ ఇరిగేషన్ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ మంథని బల్ రామయ్య , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సృజనాత్మక కార్యక్రమాలు చాలా బాగున్నాయి: కలెక్టర్ ప్రావిణ్య





**నడికూడ, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు చాలా బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా నడికుడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సివి రామన్ సైన్స్ ల్యాబ్, సావిత్రిబాయి పూలే గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణ లోని కిచెన్ గార్డెన్, సైన్స్ ల్యాబ్ లోని పరికరాలను, ప్రయోగాలకు సంబంధించిన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి దాని నిర్వహణను కూడా చేస్తుండడం అభినందనీయమన్నారు. ఇంటి ఆవరణలో చెట్లను పెంచేందుకు ఎంత కష్టపడుతామో అదేవిధంగా పాఠశాలలోనూ విద్యార్థులంతా సమష్టిగా ఆటల సమయాన్ని వెచ్చించినట్లయితే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కిచెన్ గార్డెన్ మెయింటెనెన్స్ చేస్తున్న విద్యార్థులను దీని ద్వారా ఏం నేర్చుకున్నారని అడగగా రైతులు పడుతున్న కష్టాన్ని తద్వారా నేర్చుకున్నామనే గొప్ప విషయాన్ని తెలియజేశారన్నారు. ఇంతకుముందు పుస్తకాలు ద్వారానే విషయ పరిజ్ఞానం తెలుసుకునే వారని, ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో ఇంటిగ్రేటెడ్ పాటర్న్, సైన్స్ ఎక్స్పరిమెంట్స్ ఏ విధంగా చేయవచ్చు అనే విషయాలు తెలుసుకోగలుగుతున్నారని అన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సైన్స్ ల్యాబ్ లో మనం సొంతంగా చేసే ప్రయోగాలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ నాగరాజు పాఠశాల విద్యార్థుల కోసం సైన్స్ మెటీరియల్, గ్రంథాలయానికి సంబంధించిన పుస్తకాల కోసం ఆర్థిక సహకారం అందించగా స్థానిక దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో వివిధ వస్తువులను అందించేందుకు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో వివిధ వసతుల కల్పనకు ముందుకు వచ్చిన తహసీల్దార్ నాగరాజు, స్థానిక దాతలను కలెక్టర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. సమావేశం అనంతరం పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఇతర అధికారులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# ర్యాంకింగ్స్‌లో బుమ్రా హవా

- అగ్రస్థానంలో టీమిండియా స్టార్ పేసర్
- ఐసీసీ తాజాగా ర్యాంకింగ్స్‌ను విడుదల

ఐసీసీ తాజాగా ర్యాంకింగ్స్ ను విడుదల చేసింది. ఇందులో టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన హవాను కొనసాగించాడు. 908 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. రీసెంట్ గా జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బుమ్రా.. ఆ సమయంలోనే 907 పాయింట్లతో టాప్ లో నిలిచాడు. ఆ సిరీస్ లో 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీశాడు. ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గానూ నిలిచాడు. ఇప్పుడు మరో పాయింట్ మెరుగుపరుచుకుని.. కెరీర్ బెస్ట్ పాయింట్స్ మార్క్ ను టచ్ చేశాడు. బుమ్రా తర్వాతి స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్(841), సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ(837) ఉన్నారు. ఇక పాకిస్థాన్ నోమన్ అలీ.. వెస్టిండీస్ పై తొలి టెస్ట్ లో ఆరు వికెట్ల ప్రదర్శన చేసి 761 పాయింట్లతో టాప్10లోకి దూసుకెళ్లాడు. ఆల్ రౌండ్ ర్యాంకింగ్స్ లో జడేజా కూడా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. 400 పాయింట్లతో టాప్ లో నిలిచాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అతడు నామమాత్రంగా ఆడాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగిన జడేజా .. 27 యావరేజ్ తో 135 పరుగులు సాధించాడు. ఆ తర్వాత సౌతాఫ్రికా మార్కో జాన్సన్ (294), బంగ్లాదేశ్ మెహ్దీ హాసన్(263) ఉన్నారు. ఇక బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో రోహిత్ శర్మ ఒక స్థానం దిగజారి కిందకు పడిపోయాడు.?43వ ర్యాంక్‌లో నిలిచాడు. హిట్ మ్యాన్ ఆస్ట్రేలియా సిరీస్ లో తీవ్రంగా నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు.

# ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ

- అర్హులు ఆందోళన చెందవద్దు: కలెక్టర్ ప్రావిణ్య



**నడికూడ, జనవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన గ్రామసభ ను నిర్వహించారు.ఈ గ్రామ సభ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి రూపొందించిన ముసాయిదా జాబితాలోని పేర్లు చదివి వినిపించారు. గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులను అందించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల విషయంలో అర్హులందరికీ తప్పనిసరిగా పథకాలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెంద వద్దన్నారు. ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు ఉన్న గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కేటాయించబడి నిర్మాణం పూర్తి కానటువంటి లబ్ధిదారుల ను పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# చాహల్‌ను ఎందుకు పక్కన పెట్టారు?

**- భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆగ్రహం**

భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా బీసీసీఐ మేనేజ్?మెంట్?పై గంభీరమైన ఆరోపణలు చేశాడు. 2025 ఛాంపియన్స్? ట్రోఫీ జట్టులో మిస్టరీ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్?కు చోటు దక్కకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. గతంలో అతడు మంచి ప్రదర్శనే చేసినా మేనేజ్?మెంట్ చాహల్?ను ఎందుకు పక్కన పెట్టిందో అర్థం అవ్వడం లేదని పేర్కొన్నాడు. బీసీసీఐ అతడి కెరీర్?ను క్లోజ్ చేసిందని అన్నాడు. ఈ మేరకు ఆకాశ్ తన యూట్యూబ్ ఛానెల్?లో తాజాగా వ్యాఖ్యానించాడు. 'యుజ్వేంద్ర చాహల్ కెరీర్ దాదాపు ముగిసిపోయింది. బీసీసీఐ అతడి ఫైల్‌ను క్లోజ్ చేసింది. అయితే ఇలా ఎందుకు జరిగిందనేది అర్థం చేసుకోవడం కూడా కష్టమే. 2023 జనవరిలో చాహల్? ఆఖరిసారిగా వన్డే మ్యాచ్ ఆడాడు. అప్పుడు అతడి గణాంకాలు ఆకట్టుకునేలాగే ఉన్నాయి. నిలకడగా వికెట్లు తీస్తూనే ఉన్నాడు. అయినా జట్టు నుంచి తప్పించారు. అతడు టీమ్?కు దూరమై ఇప్పటికి దాదాపు రెండేళ్లవుతోంది. కానీ, అప్పట్నుంచి అతడికి అవకాశాలు మాత్రం ఇవ్వలేదు' అని ఆకాశ్ పేర్కొన్నాడు. కాగా, 2016లో చాహల్ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 72 వన్డేల్లో 121, టీ20ల్లో 96 వికెట్లు పడగొట్టాడు. 2025 ఐపీఎల్? మెగా వేలంలో మాత్రం చాహల్ భారీ ధరకు అమ్ముడయ్యాడు. ఈ లెగ్ స్పిన్నర్?ను పంజాబ్ కింగ్స్? రూ.18 కోట్ల భారీ మొత్తానికి వేలంలో దక్కించుకుంది. 2013లో ఐపీఎల్?లోకి ఎంట్రీ ఇచ్చిన చాహల్ ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 160 మ్యాచ్?ల్లో చాహల్ 205 వికెట్లు పడగొట్టాడు.



# వీల్‌చైర్‌పై రష్మిక

**• త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌ఛైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌ఛైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# ఓటీటీ వల్లనే సినిమాలు ఫ్లాప్ అవుతున్నాయి : అక్షయ్‌కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.

## రెండోరోజూ కొనసాగుతున్న

# ఐటీ సోదాలు

**- సుకుమార్ ఇంటితోపాటు కార్యాలయాల్లోనూ సోదాలు**



హైదరాబాద్‌లో రెండో రోజూ ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. తాజాగా పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంటితోపాటు ఆఫీసులో కూడా తనిఖీలు చేపట్టారు. పుష్ప 2 సినిమాకు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్, ఆదాయ వనరులు తదితర డాక్యుమెంట్లను పరిశీలించారు. పుష్ప 2కు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్.. ఇందుకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఐటీ అధికారులు ఇప్పటికే మంగళవారం ఉదయం నుంచే హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర విషయాలపై దిల్ రాజును ప్రశ్నించగా.. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.



# ఆటోడ్రైవర్‌ను కలిసిన సైఫ్

ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాకు కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ రక్తంతో తడిసిపోయాడని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

# పోక్సో కేసులో నటుడు పరారీ



పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచంద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# తమిళ యాక్టర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉండరు

**• నేనిక్కడ పనిచేయకపోవచ్చు : గౌతమ్ వాసుదేవ్ మీనన్**



తెలుగు, తమిళం, మలయాళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని సెలబ్రిటీ గౌతమ్ వాసుదేవ్ మీనన్. యాక్టర్‌గా, స్క్రీన్ రైటర్‌గా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మలయాళ చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. మమ్ముట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ జనవరి 23న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు గౌతమ్ మీనన్. నిజం చెప్పాలంటే సినిమాలకు భారీ బడ్జెట్ అవసరం లేదు. మంచి కంటెంట్ అనేది పరిగణలోకి వస్తుంది. రూ.100 కోట్ల సినిమాలు తెరకెక్కించేందుకు బదులు రూ.10 కోట్ల బడ్జెట్‌తో పది సినిమాలు నిర్మించడంపై ఫోకస్ పెట్టాలన్నాడు. చాలా మంది తమిళ యాక్టర్లు స్క్రిప్ట్‌తో సంబంధం లేకుండా హై బడ్జెట్ సినిమాలపై పనిచేసేందుకు ఇష్టపడుతుంటారన్నాడు గౌతమ్ మీనన్. నాకొక అవకాశం ఇస్తే.. కథలతో మొదలు.. ప్రతీ విషయాన్ని మాలీవుడ్‌కు తీసుకొస్తా. ఆ కథల్లో సగానికిపైగా సినిమాలు తమిళంలో తెరకెక్కించబడవు. ఒక సినిమా మలయాళంలో సక్సెస్ అయితే దాన్ని కోలీవుడ్‌లో రీమేక్ చేస్తారు. కానీ తమిళ యాక్టర్లు మాత్రం అలాంటి ఒరిజినల్ స్క్రిప్ట్‌ను చేసేందుకు ఎప్పుడూ ఒకే చెప్పరు. ఈ ప్రకటన తర్వాత నేను తమిళ సినిమాల్లో పనిచేయలేకపోవచ్చంటూ కోలీవుడ్‌లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పుకొచ్చాడు గౌతమ్ మీనన్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ఛత్రపతి శంభాజీగా విక్కీ కౌశల్.. గూస్‌బంప్స్ తెప్పిస్తున్న 'ఛావా' ట్రైలర్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ఛావా. నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

